# నమస్తే తెలంగాణ

DISTRICT SUPPLEMENT

# మెదక్

సోమవారం 16 అక్టోబర్ 2023 | MONDAY, OCTOBER 16, 2023 | MEDAK | పేజీలు : 12 PAGES




**2018 ఎన్నికలకు ముందు** హుస్నాబాద్‌లో ఆశీర్వాద సభ నిర్వహించి ఏకంగా 88 సీట్లు గెలుపొందామని, ఈ ఎన్నికల్లోనూ ఇక్కడి ప్రజల ఆశీర్వాదంతో మూడోసారి అధిక సీట్లు గెలిచి రాష్ట్రంలో హ్యాట్రిక్ సాధిస్తామని సీఎం కేసీఆర్ ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం హుస్నాబాద్ పట్టణంలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభ వేదికగా ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. 2014లో హుస్నాబాద్‌కు ఎన్నికల సభకు వస్తూ హెలికాప్టర్ నుంచి చూస్తే రాళ్లు, రప్పలు, ఎండిన పొలాలు, బీడువారిన భూములు మాత్రమే కనిపించాయని, తొమ్మిదిన్నరేండ్ల తరువాత ఇప్పుడు చూస్తే కనుచూపు మేర పచ్చని పంట పొలాలు, నిండుగా ఉన్న చెరువులు, కుంటలను చూస్తుంటే సంతోషం అనిపించిందన్నారు. గౌరవెల్లి లాంటి ఎన్నో ప్రాజెక్టులను అడ్డుకునేందుకు ప్రతిపక్షాలు కుట్రలు చేసినా వెనుకడుగేయలేదని పేర్కొన్నారు. నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలు, పనులను ఎమ్మెల్యే సతీశ్‌కుమార్, స్థానిక నాయకులు తన దృష్టికి తెచ్చారన్నారు. అన్నింటినీ పరిష్కరిస్తానని సీఎం కేసీఆర్ సభా వేదికగా హామీ ఇచ్చారు. తలలో నాలుకలా ఉండే సతీశ్‌కుమార్‌ను 50నుంచి 60వేల మెజార్టీతో గెలిపించాలని సీఎం పిలుపునిచ్చారు.

*– సిద్దిపేట ప్రతినిధి(నమస్తే తెలంగాణ)/హుస్నాబాద్, అక్టోబర్ 15*

## మూడోసారి జైత్రయాత్ర షురూ..

లోపలి పేజీల్లో..



# హుస్నాబాద్ గెలుపు గడ్డ

## తప్పక హ్యాట్రిక్ విజయం సాధిస్తాం



హుస్నాబాద్ సభలో ప్రసంగిస్తున్న సీఎం కేసీఆర్, పక్కన బీఆర్‌ఎస్ అభ్యర్థి వొడితెల సతీశ్ కుమార్

- వొడితెల సతీశ్‌కుమార్‌ను 50నుంచి 60వేల మెజార్టీతో మూడోసారి గెలిపించండి
- నియోజకవర్గంలో పెండింగ్ పనులన్నీ పూర్తిచేస్తా
- సమస్యలు పరిష్కరించే బాధ్యత నాది
- 'గౌరవెల్లి' కాలువల నిర్మాణానికి రూ.250 కోట్లు ఇచ్చాం..
- ఐదారు నెలల్లో గౌరవెల్లిని ప్రారంభిస్తాం..
- కాలువల నిర్మాణ పనులు పూర్తి చేసుకుందాం
- కొత్తకొండ వీరభద్రస్వామి దేవాలయాన్ని అభివృద్ధి చేస్తాం..
- శనిగరం ప్రాజెక్టుకు మరమ్మతులు చేయిస్తాం
- 2014లో బీడుభూములు కనిపిస్తే... ఇప్పుడు పచ్చని పంటపొలాలు కనిపిస్తున్నాయి
- హుస్నాబాద్ ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు

## అధినేత నుంచి బీ ఫాం..

మెదక్ జిల్లాలోని మెదక్, నారాయణఖేడ్, అందోల్ అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థులు పద్మాదేవేందర్‌రెడ్డి, భూపాల్ రెడ్డి, చంటి క్రాంతి కిరణ్‌కు ముఖ్యమంత్రి కేసీఆర్ బీఫామ్‌లను హైదరాబాద్‌లో ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లాలోని ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల్లోని బీఆర్‌ఎస్ శ్రేణులు పటాకులు కాల్చి, మిఠాయిలు పంచుకుని సంబురాలు చేసుకున్నారు.



బీఆర్‌ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ నుంచి బీ ఫాం అందుకుంటున్న మెదక్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి



బీ ఫాం అందుకుంటున్న అందోల్ అభ్యర్థి చంటి క్రాంతి కిరణ్



బీ ఫాం అందుకుంటున్న నారాయణఖేడ్ అభ్యర్థి భూపాల్‌రెడ్డి

# మేనిఫెస్టో.. అద్భుతం

రైతులు, మహిళలు, ఉద్యోగులు, జర్నలిస్టులు ఇలా.. సమాజంలోని అన్నివర్గాల వారు లబ్ధిపొందేలా బీఆర్‌ఎస్ పార్టీ మేనిఫెస్టోలో సీఎం కేసీఆర్ అనేక వరాలు ప్రకటించారు. ఈ మేనిఫెస్టో అద్భుతంగా ఉన్నదని ప్రజలు, రైతులు, మహిళలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మేనిఫెస్టో ప్రకటించడంతో ప్రజలతో పాటు బీఆర్‌ఎస్ పార్టీ శ్రేణులు ఆదివారం సంబురాలు జరుపుకొన్నారు. కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం కావడానికి ఈ మేనిఫెస్టో బాటలు వేస్తుందని పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

- సంగారెడ్డి, అక్టోబర్ 15 (నమస్తే తెలంగాణ)

- సాధారణ ప్రజలకు సీఎం కేసీఆర్ వరాలు
- కేసీఆర్ బీమాతో ప్రతి ఇంటికీ ధీమా
- రైతుబంధు రూ.16 వేలకు పెంపు
- ఆసరా పింఛన్ రూ.5 వేలు, దివ్యాంగులకు రూ.6016 పెంపు
- బీఆర్‌ఎస్ మేనిఫెస్టోపై అన్ని వర్గాల్లో హర్షం

-లోపలి పేజీల్లో..



వట్‌పల్లిలో సంబురాలు చేసుకుంటున్న బీఆర్‌ఎస్ నాయకులు